నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు

రామగిరి, అక్టోబర్ 2: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 13లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ. 100, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌ల రూ. 50 సమర్పించాలని సూచించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మూసీకి 1,404 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

కేతేపల్లి, అక్టోబర్ 2 : మూసీ ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్ల ద్వారా 1,158.21 క్యూసెక్కుల నీటిని సోమవారం దిగువకు వదిలారు. ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి ప్రస్తుతం 1,404.15 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. కుడి కాలువకు 243.90 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 268.29 క్యూసెక్కులు వదిలారు.మొత్తం 1743.97 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 645 అడుగులు(4.46 టీఎంసీలు)కాగా ప్రస్తుతం 644.40 అడుగులు (4.30 టీఎంసీలు) ఉన్నట్లు ఏఈ ఉదయ్‌కుమార్ తెలిపారు.

నేడు కేతేపల్లి మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

కేతేపల్లి, అక్టోబర్ 2 : మండలంలో మంగళవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పలగూడెం గ్రామ శివారులో గల ఎఫ్‌సీఐ గోదాం చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

నాగరాజు(ఫైల్)

నందికొండ, అక్టోబర్ 2 : నాగార్జున సాగర్‌లో సోమవారం గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి చెందాడు. డ్యామ్ ఎస్‌పీఎఫ్ ఆర్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ..2018 బ్యాచ్‌కు చెందిన ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ నాగరాజు(29) డ్యామ్‌పై విధులు నిర్వహిస్తుండగా ఛాతీలో నొప్పి రావడంతో గమనించిన సిబ్బంది హుటాహుటినా స్థానిక కమలా నెహ్రూ ఏరియా దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తుండగా మరణించాడు. ఆయన స్వస్థలం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల గ్రామం. ఇటీవల ఈయనకు వివాహమైంది. పోస్టుమార్టం అనంతరం పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రభుత్వం నుంచి దహనసంస్కారాల నిమిత్తం రూ.20 వేల నగదును డ్యామ్ ఆర్ఐ భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.

కారుణ్య నియామక ఉత్తర్వు అందజేస్తున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

జడ్పీలో కారుణ్య నియామకం

నల్లగొండ, అక్టోబర్ 2: జిల్లా పరిషత్‌లో సోమవారం కారుణ్య నియామక ఉత్తర్వు ఒకరికి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, ఈఈలు తిరుపతయ్య, ముజీబొద్దిన్, డీఈలు నాగయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దేతతతత వైద్య సేవలు : అమరేందర్‌రెడ్డి

రెడ్డికాలనీలో వృద్ధుల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 2: వృద్ధులకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గవర్నర్ తమిళిసై మొబైల్ మెడికల్ కేర్ యూనిట్‌ను జిల్లాకు అందించారని రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రెడ్డి కాలనీలో డిపార్ట్‌మెంట్ ఎన్‌పవర్‌మెంట్ పర్సన్స్ డిజిబిలిటీ , మొబైల్ మెడికల్ యూనిట్ ప్రాజెక్ట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వృద్ధుల వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గాంధి జయంతి రోజు మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ తో హెల్త్ క్యాంపు నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు పుల్లారావు, దేవిరెడ్డి సంతోష్‌రెడ్డి గ్రామంలో వృద్ధులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మందడి నర్సిరెడ్డి, మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సూరెడ్డి సరస్వతి, ఉప శంకర్ శంకర్, అనిల్‌రెడ్డి, మదన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, సుజిత, మంగమ్మ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్య పరీక్షలు

తాటికల్‌వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్, అక్టోబర్ 2 : గాంధీ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాటికల్ వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు ఇచ్చి పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ వీరబ్రహ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్‌లు బొల్లం శోభాకృష్ణమూర్తి, డి. సూర్యకుమార్, రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు సూర్యచంద్రరావు, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, పూర్వ అధ్యక్షుడు తక్కెళ్ల పల్లి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్

- భర్త మృతి భార్యకు గాయాలు
- దశదిన కర్మకు వెళ్లి వస్తుండగా ఘటన

నార్కట్‌పల్లి, అక్టోబర్ : భార్యాభర్తలిద్దరూ బైక్‌పై దశదిన కర్మకు వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టడంతో భర్త మృతి చెందగా భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటన మండలంలోని అక్కెనపల్లి గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం.. అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఆకుల రవి భార్యతో కలిసి శాలిగౌరారం మండలం రామాంజపురం గ్రామంలో బంధువుల దశదిన కర్మకు హాజరై తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. ఈ క్రమంలో అక్కెనపల్లి గ్రామ శివారులో వెనుక నుంచి ట్రాక్టర్ ఢీకొనడంతో రవి(40) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక కామినేని దవాఖానాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

శాలిగౌరారం, అక్టోబర్ 2: మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ బట్ట హరితా వీరబాబు, ఎంపీటీసీ జోగు సైదమ్మశ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా సోమవారం శాలిగౌరారం గ్రామంలో పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదల సురేశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్, లయన్స్‌క్లబ్ చార్టర్ బుడిగె శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తిగా గాంధీ మార్గం

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

గాంధీ గుడిలో పూజలు చేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల, అక్టోబర్ 2 : భావితరాలు గాంధీ మార్గాన్ని అనుసరించి శాంతియుత మార్గంలో పయనించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలోని గాంధీ గుడిలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనే నిజమైన దేవుడని గాంధీజీ ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యం వల్ల దేశంలో సామాన్యుడు కూడా అత్యున్నత స్థాయి వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదగవచ్చన్నారు. తాను కూడా ఆ మార్గంలోనే పంచాయతీ సభ్యుడు నుంచి పార్లమెంట్ సభ్యుడి ఎదగానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాంధీ గుడి నిర్వాహకులు సుఖేందర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మహాత్మా చారిటబుల్ ట్రస్టు గౌర వ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మహిళా విభాగం అధ్యక్షురాలు పందిరి గీత, మండలాధ్యక్షుడు తేరట్‌పల్లి హనుమంతు, వాసవీ క్లబ్, వనితా క్లబ్ బాధ్యులు ప్రొద్దుటూరు శ్రీనివాస్, మేడిశెట్టి ఉమాశంకర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, వనమా హేమ, వనమా మౌనిక, పోలా సరిత, రంగా వెంకటేశ్వర్లు, వీలా సత్యనారాయణ, వనం నవీన్, మిర్యాల జగతయ్య పాల్గొన్నారు.

శాస్త్ర నైపుణ్యాల పెంపునకే అర్చకుల్లో పునరుశ్చరణ తరగతులు

- యాదాద్రి ఆలయ ప్రధానార్చకుడు నల్లందింగల్ లక్ష్మీనర్సింహాచార్యులు

అర్చకులకు అవగాహన కల్పిస్తున్న నల్లందింగల్ లక్ష్మీనర్సింహాచార్యులు

రామగిరి, అక్టోబర్ 2: అర్చకుల్లో శాస్త్ర నైపుణ్యాలు పెంచేందుకే అర్చక పునరుశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నట్లు యదాద్రి దేవస్థానం ప్రధాన అర్చకుడు నల్లందింగల్ లక్ష్మీనర్సింహాచార్యులు అన్నారు. ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ధూప, దీప నైవేద్య అర్చకులకు రెండ్రోజులు నిర్వహించే శిక్షణను సోమవారం తొలిరోజు నల్లగొండలోని టీఎన్‌జీఓ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాంచరాత్రగమం అనే అంశంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా శైవాగమం, వీర శైవాగమనం, గ్రామదేవతలు తదితర అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషన్ కె.మహేందర్‌కుమార్, డీడీఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దౌలాతాబాద్ వాసుదేవశర్మ, ప్రధాన కార్యదర్శి బోట్ల ఫణికుమార్‌శర్మ, డీడీఎన్ అర్చకుల అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహనశర్మ, దర్వేశిపురం ఆలయ ప్రధాన అర్చకుడు నాగోజు మల్లయ్యచారి, చెర్వుగట్టు దేవస్థానం ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వశర్మ, దేవాదాయశాఖ సూపరింటెండెంట్ లక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

మినీ బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

దీపక్‌నాయుడు, ఆదిరుత్విక్

మిర్యాలగూడ, అక్టోబర్ 2: హైదరాబాద్ నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-11 మినీ బ్యాడ్మింటెన్ పోటీల్లో మిర్యాలగూడకు చెందిన జి.దీపక్‌నాయుడు, ఎస్.ఆదిరుత్విక్ జిల్లా జట్టు తరుపున ఆడి అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించినట్లు జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు డాక్టర్ రామారావు సోమవారం తెలిపారు. రాష్ట్రం నుంచి 32 టీమ్‌లు పాల్గొన్న ఈ పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు నుంచి ప్రతిభ కనబర్చిన దీపక్‌నాయుడు, ఆదిరుత్విక్‌ను సెక్రటరీ టి.రంగారావు, జిల్లా కోచ్ రామకృష్ణ అభినందించారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేఖల భద్రాద్రి

ప్రేమ విందులో పాల్గొన్న క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులు

నల్లగొండ, అక్టోబర్ 2 : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేఖల భద్రాద్రి అన్నారు. నల్లగొండ బాప్టిస్టు చర్చిలో గ్రేస్ యువాంజిలికల్ బాప్టిస్ట్ సంఘంలో ఆర్‌వీఎం శేషయ్య మిర్యాలగూడ, ఆర్‌వీ డాక్టర్ కె. మోజెస్ అధ్యక్షతన రేఖల అన్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేమ విందు నిర్వహించారు. అంతకుముందు వర్తమానికలుగా మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఆర్‌వీ శ్యాంరాజు వాక్యం అందించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం. డేవిడ్, రిటైర్డ్ ఆర్ఎస్ఐ ఎం.ఆనందమయ్య, రిటైర్డ్ ఆర్ఐ వీవీఎం కేరీ, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.